రాజాంలో ఘనంగా రోశయ్య జయంతి వేడుకలు

విశాలాంధ్ర-రాజాం: తమిళనాడు మాజీ గవర్నర్, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్యవైశ్య పితామహులు కొనజేటి రోశయ్య 91 జయంతి వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేశ చరిత్రలో ఉమ్మడి అంధ్ర రాష్ట్ర బడ్జెట్ ను అత్యధిక సార్లు ప్రవేశపెట్టిన ఘనత ఆయనకు దక్కుతుందని అన్నారు. ఆర్యవైశ్యుల అభివృద్ధికి, రాష్ట్ర అభివృద్ధికి అయన చేసిన కృషిని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆర్యవైశ్య నాయకులు కొత్తా సాయి ప్రశాంత్ కుమార్, శ్రీమకుర్తి ప్రసాద్, వాకచర్ల వెంకట పైడి రాజు, కట్టమూరి జగన్మోహన్రావు , వేటూరి సూర్య ప్రకాష్ రావు, తదితరులు పాల్గొన్నారు.

అల్లూరి ఒక పోరాట స్ఫూర్తి

కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం: దేశంలో అనేక మంది స్వాతంత్ర్య సమరయోధులు ఉన్నప్పటికీ అల్లూరి సీతారామ రాజు పోరాట విధానమే ఒక ప్రత్యేకమని, అందుకే అల్లూరి అంత ప్రాముఖ్యత లభించిందని జిల్లా కలెక్టర్ డా.బి.ఆర్. అంబేద్కర్ పేర్కొన్నారు. అల్లూరి పేరు వింటేనే ఒక వీరత్వం, ఒక పోరాటం, ఒక స్ఫూర్తి స్ఫురణ కు వస్తుందని తెలిపారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో గురువారం అల్లూరి సీతారామరాజు జయంతి ని ఘనంగా నిర్వహించారు. ముందుగా అల్లూరి చిత్ర పటానికి కలెక్టర్ అంబేద్కర్, డి.ఆర్.ఓ అనిత, పలువురు జిల్లా అధికారులు పూల మాలలతో అలంకరించారు. అనంతరం జరిగిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ అతి పిన్న వయసులో తన జీవితాన్ని త్యాగం చేసిన దేశ భక్తుడు అల్లూరియని, అల్లూరి చరిత్ర, పోరాట విధానాలు, దేశ భక్తి యువత తెలుసుకోవాలని తెలిపారు. బ్రిటిష్ బానిస సంకెళ్ళ నుండి విముక్తిని పొందేందుకు పోరాటం చేసిన అల్లూరి చిర స్మరణీయుడని భవిష్యత్తు తరాల వారు ఎప్పటికి గుర్తు పెట్టుకోవాల్సిన వీరుడని కొనియాడారు. డి.ఆర్.ఓ అనిత మాట్లాడుతూ అల్లూరి కనిపించే శత్రువులతో పోరాటం చేశారని, ప్రస్తుతం కనిపించని శత్రువులు సమాజాన్ని చెడు మార్గంలోకి తీసుకువెళ్తున్నాయని, అలాంటి శక్తుల పట్ల జాగ్రత్త వహించాలని తెలిపారు. ముఖ్యంగా యువత చెడు మార్గాల వైపు వెళ్లకుండా మంచి మార్గంలో నడవాలని అన్నారు. గిరిజనుల, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి చిత్తశుద్ధి తో ఓని చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో సి.పి.ఓ బాలాజీ, మెప్మా పీ.డి సుధాకర రావు, ఉద్యాన శాఖ సూపరింటెండెంట్ వెంకటేష్ తదితరులు అల్లూరి చరిత్ర, ఉద్యమం పై వివరించారు. సమావేశంలో డి.పి.ఓ శ్రీధర్ రాజా, డిప్యూటీ కలెక్టర్లు రాజేశ్వరి, ప్రమీల, మురళి, సుమబాల, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి సందీప్ , పలు శాఖలకు చెందిన జిల్లా అధికారులు, కలెక్టర్ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ ఆవరణ లో అల్లూరి జయంతి ని పురస్కరించుకొని మొక్కలు నాటారు.

ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయంలో అల్లూరి జయంతి వేడుకలు

ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయంలో గురువారం మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్ డబ్ల్యు ఎస్ ఎస్ ఇ బి .ఉమాశంకర్, ఇఇ ఎస్ కవిత, అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్ ఆధ్వర్యంలో...

విజయనగరం టౌన్: విప్లవ వీరుడు అల్లూరి సీతా రామరాజు జయంతిని పురస్కరించుకొని, జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీసు కార్యాలయంలో అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది అల్లూరి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్యం కేవలం సాయుధ పోరాటంతోనే సిద్ధిస్తుందని విశ్వసించి, స్వాతంత్ర్య సాధన కోసం అల్లూరి సీతారామరాజు విప్లవ పందాను ఎన్నుకున్నారన్నారు. మన్యంలో బ్రిటీషు వారి దోపిడీని ఎదుర్కొని, గిరిజనులకు అండగా నిలిచి, వారిని ఎంతగానో చైతన్యపర్చారన్నారు. అల్లూరి సీతారామరాజు నేడు భౌతికంగా మన మధ్య లేనప్పటికీ స్వాతంత్ర్య సంగ్రామంలో ఆయన చూపిన తెగువ, పట్టుదల మనందరికి ఆదర్శనీయమని, స్ఫూర్తిదాయకమని జిల్లా అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్ అన్నారు. అనంతరం, అల్లూరి చిత్రపటానికి అదనపు ఎస్పీ అస్మా ఫర్హీన్ పూల మాల వేసి, పుష్పాలు సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ యూనివర్స్, డిసిఆర్బీ సిఐ జె. మురళి, ఆర్ఐలు ఎన్.గోపాలనాయుడు, ఆర్. రమేష్, టి.భగవాన్, ఆఫీసు పర్యవేక్షకులు ప్రభాకరరావు, వెంకటలక్ష్మి, ఆర్.ఎస్.ఐలు సూర్యనారాయణ, వరప్రసాద్, తిరుపతి రావు, గోపాలరావు, ముబారక్ ఆలీ, మహేష్, రామారావు, మంగలక్ష్మి, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని, విప్లవ వీరుడు అల్లూరి చిత్ర పటానికి పుష్పాలు సమర్పించిన ఘనంగా నివాళుల అర్పించారు.

విజయనగరం టౌన్: విప్లవజ్యోతిగా, పోరాట యోధునిగా, మన్యం వీరునిగా అల్లూరి సీతారామరాజు చిరస్మరణీయుడని నగర మేయర్ విజయలక్ష్మి అన్నారు. ఈరోజు అల్లూరి సీతారామరాజు 127 వ జయంతి ని పురస్కరించుకొని నగరపాలక సంస్థ కార్యాలయంలో అల్లూరి చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. కమిషనర్ ఎం.ఎం. నాయుడు, సహాయ కమిషనర్ సిహెచ్ తిరుమలరావు, మున్సిపల్ అసోసియేషన్ అధ్యక్షుడు పట్నాల వెంకటేశ్వరరావు, ఇతర సిబ్బంది అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భం గా మేయర్ విజయలక్ష్మి మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో అల్లూరి సీతారామరాజు చూపిన పోరాటపటిమ చరిత్ర పుటల్లో నిలిచిపోతుందన్నారు. అల్లూరి విప్లవ జ్వాలను రగిలించిన మహాయోధుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ అమ్మాజీ రావు, టి పి ఆర్ ఓ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

సాయుధ పోరాట యోధుడు అల్లూరి

ఎమ్మెల్యే పూసపాటి అదితి

విజయనగరం అర్బన్ : భారతదేశ స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ వారిపై అలుపెరుగని సాయుధ పోరాటం చేసి, అదే సాయుధ పోరాటంలో ప్రాణాలర్పించిన త్యాగధనుడు, యోధుడు అల్లూరి సీతారామ రాజు అని పొలిట్ బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్ గజపతి రాజు, విజయనగరం ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతిరాజు అన్నారు. అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా గురువారం రింగ్ రోడ్డు జంక్షన్‌లో ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదితి గజపతిరాజు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహాజ్వాల శక్తిగా అల్లూరి సీతారామరాజు గుర్తింపు పొందారని పేర్కొన్నారు. బ్రిటిష్ వారితో అలుపెరగని పోరాటం చేసి అల్లూరి సీతారామరాజు 22 ఏళ్ల వయసులోనే అసువులు బాయటం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

అల్లూరి విగ్రహానికి ఎమ్మెల్యే మాధవి ఘన నివాళులు

పూసపాటిరేగ: అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా పూసపాటి రేగ లో అల్లూరి సీతా రామరాజు విగ్రహానికి నెల్లిమర్ల నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నెల్లిమర్ల టిడిపి ఇంచార్జ్ బంగార్రాజు, మాజీ సర్పంచ్ సన్యాసినాయుడు, పూసపాటి రేగ. జనసేన్. అధ్యక్షుడు జల పార శివ రాజులు పాల్గొన్నారు.

మన్యం వీరుడు అల్లూరి కి ఘన నివాళులు

విశాలాంధ్ర-బొబ్బిలి: మన్యంవీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ రావు, కౌన్సిల్ సభ్యులు ఆధ్వర్యంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తహశీల్దార్ కార్యాలయం లో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు సందర్భంగా ఉప తహశీల్దార్ చిన్నారావు, రెవెన్యూ ఇన్స్పెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ఆధ్వర్యంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కొండగుంపాంలో ఘనంగా అల్లూరి జయంతి

నెల్లిమర్ల: మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి వేడుకలు కొండగుంపాంలో గురువారం ఘనంగా నిర్వహించారు. సిపిఐ మండల కార్యదర్శి మొయిద పాపారావు ఆధ్వర్యంలో అల్లూరి చిత్రపటానికి పూలమాలవేసి నివాళ్లర్పించారు. పాపారావు మాట్లాడుతూ భారత స్వతంత్ర పోరాటంలో అల్లూరి కీలక పాత్ర పోషించారని చెప్పారు. పోరాటం ద్వారా స్వతంత్రం సముపార్జిం చొచ్చని అల్లూరి చాటిచెప్పి ప్రాణత్యాగం చేశారని వెల్లడించారు. కార్యక్రమంలో పోలిపల్లి సూరి, మొయిద ఆదినారాయణ, మొయిద తవిటినాయుడు, బండి సత్యనారాయణ, మొయిద రమణమ్మ, చెల్లూరి వెంకన్న పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-శృంగవరపుకోట: మండలంలోని పోతనాపల్లి సబ్‌స్టేషన్ మెయింటేనెన్స్ పనులు నిమిత్తం సబ్‌స్టేషన్ పరిధిలోని సీతంపేట, వినాయకపల్లి, దొగ్గపేట, తలారి, ఉసిరి, ఎస్.జి.పేట, వెంకటరమణపేట కొత్తూరు, శివరామరాజుపేట, వశి, తిమిడి, వేచలపూడి గ్రామాల్లో శుక్రవారం ఉదయం 7గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఏపీఈపీడీసీఎల్ విజయనగరం రూరల్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జి.సురేష్ బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా గ్రామాల్లో విద్యుత్ వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని కోరారు.

6న ఉత్తరాంధ్ర సుజల స్రవంతి సాధనపై రౌండ్ టేబుల్

విశాలాంధ్ర-విజయనగరం: డాక్టర్ బాబు జగజీవన్ రామ్ ఉత్తరాంధ్ర సృజల స్రవంతి ప్రాజెక్టు సాధనకై ఈనెల 6న రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని ఏపీ రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి బుడితి అప్పలనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం విజయనగరం పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో ఉదయం 10 గంటలకు సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రముఖ స్వతంత్ర సమరయోధులు, మాజీ ఉప ప్రధాని,రైతు బాంధవులు డాక్టర్ బాబు జగజీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఉత్తరాంధ్ర వెనుకబాటు కు పరిష్కారం అంశాలపై జరిగే సమావేశానికి విజయనగరం ఉమ్మడి జిల్లాలకు చెందిన రైతు,రైతు శ్రేయోభిలాషులు,మేధావులు,కవులు, రచయితలు పాల్గొని భవిష్యత్ కార్యాచరణ రూపొందించడంలో భాగస్వాములు కావాలని కోరారు.

విద్యుత్‌షాక్‌కు పారిశుధ్య కార్మికుడు మృతి

విశాలాంధ్ర-డెంకాడ: మండలంలోని సింగవరం గ్రామపంచాయతీ పరిధిలో పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తున్న బొబ్బాది పైడిరాజు గురువారం ఉదయం 6 గంటల సమయంలో సింగవరం పంచాయతీ మధుర గ్రామం లెం పేట ప్రభుత్వ పాఠశాల పక్కన ఉన్న గ్రామానికి చెందిన మంచినీరు బోరుబావి యొక్క మోటారు వైరు దగ్గర కొడవలితో గడ్డి కోస్తున్న సమయంలో మోటార్ వైరు తగిలి ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి అక్కడికక్కడే మరణించినాడు విషయం తెలుసుకున్న డెంకాడ ఎస్సై కృష్ణమూర్తి సంఘటన స్థలాన్ని పరిశీలించినారు మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలి

ఎమ్మెల్యే కిమిడి కళావెంకట రావు

విశాలాంధ్ర-గుర్ల: అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని. ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే కిమిడి కళావెంకట రావు అధికారులకు సూచించారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మండల అధికారులతో గురువారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని, ఖరీఫ్ సీజన్ అవసరమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండాలని, పశువులకు టీకాలు వేయించాలి సంబంధింత అధికారులకు ఆదేశించారు తోటపల్లి సాగునీటి కాలువ తుప్పలతో అధ్వానంగా ఉందని, కాలువలో పూడికలు తొలగించినందుకు రూ.20 లక్షలు కేటాయిస్తున్నామని తెలిపారు. పూడికలు పనులు త్వరలో ప్రారంభించి మండలం అంతట తోటపల్లి సాగునీటి అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్ మల్లిక్ నాయుడు, రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజర్ సెక్రెటరీ వెన్ని సన్యాసినాయుడు, తిరుమలరాజు కిరణ్ బాబు, మండల పార్టీ అధ్యక్షుడు సిహెచ్ మహేష్, ఎంపీడీవో వెంకటరమణ, తాసిల్దార్ రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో భారత్‌బంద్ విజయవంతం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్: ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నేడు పిలుపునిచ్చిన భారత్ బంద్ విజయనగరంలో సంపూర్ణంగా జరిగింది. ఈ సందర్భంగా నీట్ స్కాంపై సిట్టింగ్ చేత విచారన జరిపించాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ని రద్దు చేయాలని కోరుతూ కోట జంక్షన్ వద్ద ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగభూషణం, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు డి రాము,,ఎన్ ఎస యు ఐ జిల్లా అధ్యక్షులు గణేష్ ,పిడిఎఫ్ నాయకులు రాకేష్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నీట్ కుంభకోణం పై ఐక్య విద్యార్థి సంఘాలుగా పోరాడుతున్నామని దానిలో భాగంగా భారత్ బంద్ విజయనగరం జిల్లాలో సంపూర్ణంగా జరిగిందని తెలిపారు. దేశంలో ఇంత పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తం అవుతున్న కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఇప్పటివరకు ఈ విషయంపై సరైన స్పందన చూపించకపోవడం సిగ్గుచేయడానికి విమర్శించారు. విద్యాశాఖ మంత్రి విద్యను పట్టించుకోకపోతే ఇంకా ఏ శాఖ మంత్రి చూస్తారని విమర్శించారు. ఇటువంటి ఎన్నో లీకులకు కారణమవుతున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ని తక్షణమే రద్దు చేయాలని వాటి స్థానంలో గతంలో రాష్ట్ర ప్రభుత్వాలు సీట్లు కేటాయించే హక్కును కలిగి ఉండేవో ఆ హక్కును తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మేధావులు తయారు చేసే సెంట్రల్ యూనివర్సిటీలో విద్యార్థి నాయకుల పై దాడులు ఆపాలని కోరారు. అదేవిధం గా నూతన జాతీయ విద్యా విధానం పేరుతో దేశవ్యాప్తంగా మూతివేసిన పాఠశాల తిరిగి తెరిపించాలని డిమాండ్ చేశారు. ఈ అన్ని డిమాండ్లకై జరుగుతున్న భారత్ బంద్‌ను జయప్రదం చేసిన విద్యార్థులకు, కళాశాల, పాఠశాల యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి ఈ డిమాండ్ల సాకారానికి కృషి చేయాలని లేకపోతే దీనిపై ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో దేశంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని దీనికి కేంద్ర ప్రభుత్వం వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. నిరసన ప్రదర్శన అనంతరం సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీ సి టి యు ,ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యార్థులతో కలిసి , ఏఐఎస్ఎఫ్ ,ఎస్ఎఫ్ఐ, పి డి ఎస్ ఓ , ఎన్ ఎస్ యు ఐ నాయకలు ఆందోళనలు నిర్వహించారు. ఈ ఆందోళనలో విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో , ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గౌరీ , ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి సుమన్ , ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జె. రవికుమార్ పి రమేష్ లు , ఎస్ ఎఫ్ ఐ పట్టణ అధ్యక్షులు కె రాజు , నాయకులు కల్యాణి , సుస్మిత ,బాను , వెంకటరమణ , గుణ, దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ ఉపకారవేతనాలకు ఓటీపీఆర్ సంఖ్య తప్పనిసరి

విశాలాంధ్ర-భోగాపురం: జాతీయ స్థాయిలో ప్రభుత్వం అందించే ఉపకారవేతనాలకు వన్ టైం రిజిస్ట్రేషన్ నెంబర్ తప్పనిసరని మండల విద్యా శాఖాధికారి రమణమూర్తి తెలిపారు. నేషనల్ స్కాలర్షిప్ కు విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నప్పుడు వన్ టైం రిజిస్ట్రేషన్ నెంబర్ ను జాతీయ విద్యా మంత్రిత్వ శాఖ జారీ చేస్తుందని అన్నారు.వన్ టైం రిజిస్ట్రేషన్ నెంబర్ పొందిన విద్యార్థులు నేషనల్ స్కాలర్షిప్ పోర్టల్ లో నేరుగా ఏ స్కాలర్షిప్ కోసమైనా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.2023-24 విద్యాసంస్థల నుండి నేషనల్ స్కాలర్షిప్ పోర్టల్లో ముఖప్రామాణీకరణ తప్పనిసరి చేయబడిందన్నారు.మొబైల్ లో గూగుల్ ప్లే స్టోర్ నుండి యెన్.ఎస్.పి ఒ.టి.ఆర్ యాప్ ద్వారా వన్ టైం రిజిస్ట్రేషన్ చేసుకోచ్చని తెలిపారు.

జోరుగా పూడికతీత పనులు

విశాలాంధ్ర -తెర్లాం: మండలంలో అరసబలగ గ్రామ పంచాయితీలో సర్పంచ్ కొరగంజి సాయిరాం ఆధ్వర్యంలో వచ్చే వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలలో భాగంగా కాలువల్లో పూడిక తీయించడం జరిగిందని సర్పంచ్ సాయిరాం విలేకరులతో తెలిపారు.

జనవాణి నిర్వహించిన ఎంఎల్‌ఏ మాధవి

అధికంగా తాగునీటికై వినతులు

విశాలాంధ్ర -పూసపాటిరేగ, మండలంలో గల చల్లవాని తోట గ్రామంలో గురువారం జనవాణి కార్యక్రమానికి నెల్లిమర్లఎమ్మెల్యే లోకం మాధవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె ప్రజల నుండి సమస్యలను స్వీకరించారు గ్రామ ప్రజలు ఎక్కువగా గ్రామంలో మంచినీటి ఎద్దడి ఎక్కువగా ఉందని స్వచ్ఛమైన మంచినీళ్లు అందించాలని, మురికి నీటి వ్యవస్థ చాలా అధ్వానంగా ఉందని దానికోసం డ్రైనేజీలు నిర్మించాలని కోరారు. అంగన్వాడి శాశ్వత భవనాలు లేక ఎంతో ఇబ్బందువుతున్న తరుణంలో వాటి నిర్మించాలని కోరారు. వినతల స్వీకరించిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని. ఆమె ఆదేశించారు ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ నాయకులతో పాటు అన్ని శాఖల అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రసూతి మరణం సంభవిస్తే కఠిన చర్యలు : కలెక్టర్

విశాలాంధ్ర-విజయనగరం: ఇకనుంచీ జిల్లాలో ఒక్క ప్రసూతి మరణం సంభవించినా, సంబంధిత అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ హెచ్చరించారు. జిల్లా, డివిజన్ స్థాయి ప్రసూతి, పెరినాటల్ చైల్డ్ డెత్ సర్వైలెన్స్ రెస్పాన్స్ (ఎంపిసిడిఎస్ఆర్) కమిటీ సమావేశం గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగింది. ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలల్లో జిల్లాలో ఏడు మాతృశిశు మరణాలు సంభవిం చగా, వాటిపై కలెక్టర్ సమీక్షించారు.ఆయా మరణాలకు కారణాలను తెలుసు కున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ అంబేద్కర్ మాట్లాడుతూ, ఇకనుంచి జిల్లాలో ఒక్క మాతృ,శిశు మరణం కూడా సంభవించడానికి వీల్లేదని స్పష్టం చేశారు. సిబ్బంది నిర్లక్ష్యాన్ని విడనాడాలని, మరింత బాధ్యతాయుతంగా పనిచేయాలని ఆదేశించారు. మరణాల తరువాత సమీక్షించడం కంటే, వాటిని సంభవించకుండా అరికట్టడమే మనకు అత్యంత ముఖ్యమని ఆయన స్పష్టంచేశారు. వైద్యారోగ్య సిబ్బంది ఏమాత్రం నిర్లక్ష్యంగా వ్యవహ రించినా, ఏమరుపాటుగా ఉన్నా ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని హెచ్చించారు. ప్రతీక్షణం అప్రమత్తంగా ఉండాలని, క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు గుర్తిస్తే వైద్యాధికారులు, జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఇంతపెద్ద వైద్యారోగ్య వ్యవస్థ, ఇంత యంత్రాంగం ఉండికూడా మాతృమరణాలు ఎందుకు సంభవిస్తున్నాయని ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. క్షేత్ర స్థాయిలో ఆశావర్కర్లు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీలు ఉండికూడా ఏమి చేస్తున్నా రని ప్రశ్నించారు. జరుగుతున్న మరణాల్లో 90శాతం వరకు అరికట్టదగినవేనని ఆయన స్పష్టం చేశారు. ఇకనుంచీ ఎక్కడైనా ప్రసూతి మరణం సంభవిస్తే, సంబంధిత అధికారులు, సిబ్బందిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడబోనని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఎస్.భాస్కరరావు, డిసిహెచ్ఎస్ డాక్టర్ గౌరీశంకర్, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ అచ్చుతకుమారి, కమిటీ సభ్యులు, వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అందరి రైతులకు విత్తనాలు అందుబాటులో ఉండాలి : కొత్తవలస ఏడిఏ ఎల్ విజయలక్ష్మి

విశాలాంధ్ర -లక్కవరపుకోట: అందరి రైతులకు వరి విత్తనాలు అందుబాటులో ఉండాలని కొత్తవలస ఏ డి ఏ ఎల్ విజయలక్ష్మి అన్నారు. గురువారం మండలంలోని భీమాలి గ్రామంలో శ్రీ పరమేశ్వరి ఆగ్రో కెమికల్స్ షాపును తనిఖీ చేసిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎవరైనా విత్తన డీలర్లు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవని అన్నారు. రైతులకు కావలసిన వరి విత్తనాలు అందుబాటులో ఉంటే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. కార్యక్రమంలో మండల ఏవో ఎం స్వాతి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే కోండ్రు

విశాలాంధ్ర-రాజాం: రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీ మోహన్ జిల్లా కలెక్టర్ డా. అంబేద్కర్ ను మర్యాదపూర్వకంగా కలిసారు. రాజాం నియోజకవర్గం అభివృద్ధికి సహకరించాలని ఆయన కలెక్టర్ ను కోరారు. ఆయన వెంట ఆయన సోదరుడు కోండ్రు జగదీష్ ఉన్నారు.

సత్య కళాశాల లో అల్లూరి సీతారామరాజు జయంతి

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : స్థానిక తోట పాలెం లో గల సత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలలో మన్యం వీరుడుఅల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కళాశాల సంచాలకులు డాక్టర్ ఎం శశి భూషణ రావు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సంగ్రామం లో మహోజ్వల శక్తి గా వెలుగొందిన వీరుడు, గిరిజన తాడిత పీడిత ప్రజలను స్వాతంత్ర్య సంగ్రామం నకు సమాయత్తం చేసిన ఆ మహనీయుడి స్ఫూర్తి తో మనం పురోగమించాల్సిన అవసరం ఇప్పటికీ వుంది. సమ సమాజ స్థాపనకు అల్లూరి సీతారామరాజు చూపిన బాట మనకు ఆదర్శ ప్రాయమని అన్నారు. కళాశాల హిస్టరీ అధ్యాపకులు మాట్లాడుతూ మన్యం ప్రాంతం లోనే సంచరించి దేశానికి యెనలేని సేవ చేసిన మహనీయుడు అల్లూరి సీతారామరాజు అని, చదువులేకపోయిన ఎన్నో ప్రాంతాలు తిరిగి జ్ఞాన సముపార్జన చేసుకొని బ్రిటిష్ వారిని గడ గడ లాడించిన వ్యక్తి అని, అతి చిన్న వయసులోనే తన దైన శైలిలో స్వాతంత్ర్య పోరాటం చేసిన వ్యక్తి మన అందరికీ ఆదర్శం అని అన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం వి సాయి దేవ మణి, ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ బి. సూరపు నాయుడు, ఎన్ సి సి ఆఫీసర్. ఎం ఉదయ్ కిరణ్, అధ్యాపకులు మరియు ఎన్ సి సి కెడేట్స్ పాల్గొన్నారు.

CHANGE OF MY NAME & DOB

I, Sumalatha is legally wedded spouse of JC-355382N Naib Subedar Ramesh Suravarapu have changed my name & date of birth from Suma Latha, 16 Apr 1987 to Suravarapu Sumalatha, 05 Aug 1986 vide affidavit dated 8 Sep 2023 sworn before CH Sankararao Notary Rajam, Vizianagaram.

స్వామి వివేకానంద ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

ఆశయ యూత్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు రెడ్డి రమణ

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి ఆశయ యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో వివేకానంద బస్ జంక్షన్ వద్ద వివేకానంద 143 వర్ధంతి సందర్భంగా అ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ వివేకానంద విగ్రహానికి శుభ్రం చేసి నివాళుఅర్పించారు. కార్యక్రమంలో ఆశయ సంస్థ అధ్యక్షుడు రెడ్డి రమణ మాట్లాడుతూ. స్వామి వివేకానంద వారు లేక పోయినా అయన రచించిన పుస్తకాలు ద్వారా అయన ఆశయాలు పుస్తకాలు రూపంలో వున్నాయాని,యువత అయన ను స్ఫూర్తిగా తీసుకోవాలని భారతదేశం లో స్వామి వివేకానంద వారు జన్మించాక పోతే భారతదేశం యువత ఏమిఅయాపోతరో, భారతదేశం యొక్క సనాతన ధర్మలను ఏవతూ ప్రపంచ దేశంలో తీసుకుని వెళ్లిన ఏకైక వ్యక్తి స్వామి వివేకానంద వారు యువత చెడు మార్గంల వైపు వెళ్లకుండా వివేకానంద పుస్తకాలు చదవాలని అన్నారు. కార్యక్రమం లో శ్రీ కనకమహా లక్ష్మీ ఆటో వర్కర్స్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - దేవదాయ ధర్మదాయ శాఖ

శ్రీ నీలకంఠేశ్వరస్వామి వారి దేవస్థానం

చీపురుపల్లి మండలం మరియు గ్రామం, విజయనగరం జిల్లా.

ఆర్.సి. నెం.16బి/2024 తే.04.07.2024ది

టెండర్ కం బహిరంగ వేలముల ప్రకటన

శ్రీరామస్వామి వారి దేవస్థానం, రామతీర్థం అనుబంధ దేవాలయము అయిన చీపురుపల్లి మండలం మరియు గ్రామం నందు గల శ్రీ నీలకంఠేశ్వర స్వామి వారి దేవస్థానం యొక్క హక్కు భుక్తము కలిగిన సర్వే నెం. 45/1 లో గల 16 షాపులను నెల వారి అద్దె చెల్లించు ప్రాతిపదికన 3 సంవత్సరముల కాలపరిమితికి అనగా తే 01.08.2024 ది నుండి తే 31.07.2027 ది వరకు లీజు పొందుటకు గాను శ్రీరామస్వామి వారి దేవస్థానం, రామతీర్థం వద్ద తే 24.07.2024 ది నాడు ఉదయం 11.00 గం. లకు టెండర్ కం బహిరంగ వేలము వేయుట జరుగునని తెలియజేయడమైనది. మిగిలిన వివరములకై శ్రీ నీలకంఠేశ్వర స్వామి వారి దేవస్థానం, చీపురుపల్లి గ్రామములో ఈ దేవాలయ కార్యాలయము పనిచేయు వేళలలో అడిగి తెలుసుకొనగలరు.

సం/- వై శ్రీనివాస రావు
కార్యనిర్వాహణాదికారి

వార్డు సమస్యలపై ఎమ్మెల్యే కోండ్రుకు వినతి

విశాలాంధ్ర-రాజాం: శ్యాంపురంలో ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమానికి రాజాం మున్సిపాలిటీ 20 వార్డులో పలుసమస్యలపై రాజాం ఎమ్మెల్యే కొండ్రు మురళి మోహన్ కి 20 వార్డుకి చెందిన కూటమి నాయకులు పలువురు వినతిపత్రం అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో నాయకురాలు యందవ కుమారి, బీజేపీ టౌన్ ప్రెసిడెంట్ జొన్నాడ రంజిత్, తెలుగుదేశం నాయకులు అంపోలు శ్రీను, తోలేటి బుజ్జి, తోలేటి రాము, సవలపురపు శ్యామ్, మిగిలిన కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

మన్యం వీరుడు అల్లూరికి ఘన నివాళులు

మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ...

విశాలాంధ్ర-చీపురుపల్లి: చీపురుపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా మన్యం వీరుడు, విప్లవ జ్యోతి అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిం చారు, ఈ కార్యక్రమానికి జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, మండల వైస్సార్ పార్టీ అధ్యక్షులు ఇప్పిలి అనంతం, జిల్లా కార్యదర్శి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు, (1897 జూలై 4 - 1924 మే 7) భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహోజ్వల శక్తి. ఇతడు జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్య ఉద్యమంలో ఒక ప్రత్యేక అధ్యాయం. సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని నమ్మి, దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు. కేవలం 27 ఏళ్ళ వయసులోనే నిరక్షరాస్యులు, నిరుపేదలు, అమాయకులు అయిన అనుచరులతో, చాలా పరిమిత వనరులతో బ్రిటీషు సామ్రాజ్యమనే మహా శక్తిని ఢీకొన్నాడు. అన్నారు. స్వాతంత్ర పోరాటంలో అల్లూరి సీతారామరాజు గారి పాత్ర ఈ నాటి యువత అందరూ ఆదర్శంగా తీసుకోవాలని, బానిస సంకెళ్లు తెంచి స్వరాజ్య పోరాటం లో అల్లూరి ప్రజల్లో పోరాట స్ఫూర్తి రగిలించారు అని అటువంటి మహానుభావులు త్యాగ ఫలం ఈ దేశానికి స్వాతంత్రం అని అన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గిరిడి రామదాసు, కోసిరెడ్డి రమణ, మాజీ సర్పంచ్ కంది అప్పారావు, మంగళగిరి శ్రీనివాసరావు, రెడ్డి నీలకంఠం, మొందేటి శ్రీను, ప్రభాత్ కుమార్, మీసాల సీతారాం, నాగచైతన్య, వెంకీ, వినోద్, జె.ఈ. రమేష్, ఏ. ఓ. ప్రవీణ్ కుమార్, సురేష్, ఎంపీడీఓ ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జామిలో ఘనంగా అల్లూరి జయంతి వేడుకలు

జామి: మండలంలో స్వాతంత్ర్య సమరయోదుడు, మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 127వ జయంతి ఉత్సవాలను గురువారం ఆయా కార్యాలయాలలో ఘనంగా నిర్వహించారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ జి. రాంబాయి అల్లూరిచిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈకార్యక్రమంలో డిటి సునీత,సర్వే డిటి శ్రీనివాస్, ఆర్ఐ శ్రీదేవి,

ఎంఎస్ఓ ఖాదర్‌తోపాటు సిబ్బంది పాల్గొన్నారు. అలాగే మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ వి.తిరుమల రావు ఆధ్వర్యంలో జయంతిని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన అల్లూరి నాడు పోరాడిన తీరును సిబ్బందికి వివరించారు. ఈకార్యక్రమంలో ఏఓ నరసింహం, సీనియర్ అసిస్టెంట్ శివప్రసాద్‌తోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

శాఖా గ్రంధాలయంలో..

శృంగవరపుకోట : శృంగవరపుకోట శాఖా గ్రంధాలయంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లైబ్రేరియన్ దామోదర శ్రీధర్, పాఠకులు అల్లూరి చిత్రపటానికి నివాళులర్పించారు. బ్రిటిష్ సాయుధ బలగాలను మన్యం వీరుడు అల్లూరి ఎదిరించిన ధైర్య సాహసాలను లైబ్రేరియన్ శ్రీధర్ వివరించారు.

తహశీల్దార్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో...

బ్రిటిష్ సేనలను హడలెత్తించిన మహా ధైర్యవంతుడు, స్వాతంత్ర్య సమరయోధులు అల్లూరి సీతారామరాజు అని తహశీల్దార్ ఎస్.కిరణ్ కుమార్ గుర్తుచేశారు. ఎస్.కోటలోని తహశీల్దార్ కార్యాలయంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లూరి సీతారామరాజు జీవిత విశేషాలను, దేశం కోసం ప్రాణాలర్పించిన తీరును వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ భరత్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

తెర్లాం: మండల కేంద్రం లో గురువారం తహశీల్దార్ కార్యాలయం లో అల్లూరి సీతారామరాజు 127 వ జయంతి సందర్భంగా అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి తహశీల్దార్ రాజ్యలక్ష్మి, తన తో పాటు కింద స్థాయి సిబ్బంది పూలమాలలు వేసి స్మరించుకున్నారు అని విలేకర్ తో తెలిపారు.

తెర్లాం శాఖ గ్రంధాలయంలో ...

తెర్లాం శాఖ గ్రంధాలయం లో గురువారం మన్యం వీరుడు అయినా అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘణంగా నిర్వహించారు. ఈ కార్యక్రమము స్థానిక గ్రంధాలయ అధికారి సి. హెచ్. కృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కే. విస్సు టీచర్, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపీడీవో ఎం పావని ఆధ్వర్యంలో..

మెరకముడిదాం: మన్యం వీరుడు అల్లూరి సీతా రామరాజు జయంతి సందర్భంగా ఎంపీడీవో ఎం పావని ఆయనకు నివాళి అర్పించి. ఆమె మాట్లాడుతూ . బ్రిటిష్ పాలకులపై పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరు పేరు వింటేనే ఒక మహోజ్వాల శక్తి స్ఫూర్తి అందరికీ అందుతాయని ఆమె అన్నారు. పంచాయితీ విస్తరణ అధికారి పుష్పారావు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన జులై 4 1897లో పాండ్రింగి అనే గ్రామంలో జన్మించారని. 20వ శతాబ్ద వలస భారత దేశంలో అణగారిన మన్యం తిరుగుబాటు లేదా 1922 నాటి రంప తిరుగుబాటు నాయకుడిగా గిరిజన ప్రజల ఆకర్షణీయమైన నాయకుడిగా ఎదిగాడు పోరాటయోధుడని గుర్తు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో ఉపాధి హామీ ఇంచార్జ్ ఏపీవో నాగేంద్ర కుమార్, ఉపాదా మీ సిబ్బంది ఎంపీడీవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవో చంద్ర కుమారి ఆధ్వర్యంలో...

దత్తిరాజేరు: మండల పరిషత్ కార్యాలయం మరియు రాజుల రామచంద్రపురం గ్రామంలో గురువారం ఎంపీడీవో చంద్ర కుమారి అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్రం కోసం బ్రిటిష్ వారిపై అలుపెరిగిన పోరాటం చేసిన అల్లూరి సీతారామరాజు ఆదర్శనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో శివాజీ, పంచాయతీ సెక్రటరీలు, తదితరులు పాల్గొన్నారు.

గజపతినగరం : మన్యం వీరుడు విప్లవ జ్యోతి అల్లూరి సీతారామ రాజు జయంతి వేడుకలు గురువారం గజపతి నగరం ఎంపీడీవో ఆఫీసులో ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి జడ్పిటిసి గార తవుడు హాజరై మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటంలో అల్లూరి సీతారామరాజు పాత్ర యువత అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు బానిస సంకెళ్లు తెంచి స్వరాజ్య పోరాటంలో అల్లూరి ప్రజల్లో పోరాట స్ఫూర్తి రగిలించాలని అటువంటి మహనుభావుల త్యాగఫలం ఈ దేశానికి స్వాతంత్ర మన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జయంతి ప్రసాద్ ఇన్చార్జ్ ఈవోపీఆర్డి పప్పు సుదర్శనం మరియు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గజపతినగరం గ్రామ సచివాలయంలో గజపతి నగరం గ్రామ సచివాలయంలో గురువారం గ్రామ కార్యదర్శి మంత్రి రమణ గ్రామ సర్పంచ్ నరవ కొండమ్మ ఆధ్వర్యంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా అల్లూరి చిత్రపటానికి సర్పంచ్ కొండమ్మ పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

గజపతినగరం తాసిల్దార్ కార్యాలయంలో గజపతినగరం తాసిల్దార్ కార్యాలయంలో గురువారం మన్యం వీరుడు శ్రీ అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆ మహా నాయకునికి తాసిల్దార్ సిహెచ్ వి రమేష్ మరియు కార్యాలయ సిబ్బంది పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

ఎన్‌టిఏ ను తక్షణమే రద్దు చేయాలి : ఎస్ఎఫ్ఐ

విశాలాంధ్ర -రామభద్రపురం: నీట్ పరీక్ష లీక్ అయిన కారణంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ని కేంద్ర ప్రభుత్వము తక్షణమే రద్దు చేయాలని బొబ్బిలి నియోజకవర్గం స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నాయకుడు కె మణికుమార్ అన్నారు. దేశవ్యాప్త కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో జిల్లా పరిషత్ హై స్కూల్లో విద్యార్థులు చే నీట్ పరీక్షల జరిగిన అవకతవకలపై ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మణికుమార్ మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వము విద్యార్థులు భవిష్యత్తుతో చలగాటము ఆడుతుందని, నీట్ పరీక్ష లీకేజీ విషయంలో ఎంతమందికి సంబంధం ఉందో వారందరినీ అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. పరీక్షను కూడా తక్షణమే రద్దుచేసి మరలా నీట్ పరీక్ష నిర్వహించాలని అన్నారు. పరీక్ష విధానము కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో కాకుండా రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగిస్తే సమర్థవంతంగా ఈ పరీక్షను నిర్వహించవచ్చునని అభిప్రాయం వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థులు అనేక సమస్యలతో సతమతమవుతున్నారని వాటన్నింటినీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలు గ చేసుకొని పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

అక్రమ పశువుల రవాణా అరికట్టాలి

అధికారులను ఆదేశించిన రెవెన్యూ డివిజనల్ అధికారి సాయిశ్రీ

విశాలాంధ్ర-బొబ్బిలి : డివిజన్ లోని పెదమానాపురం సంత నుండి పశువులు అక్రమ రవాణా జరుగుతుందని పిర్యాదులు వస్తున్నాయని వాటిపై చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖ అధికారులను రెవెన్యూ డివిజనల్ అధికారి ఎ.సాయిశ్రీ ఆదేశించారు. గురువారం రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం లో డివిజన్ జంతు సంక్షేమ కమిటీ సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో రెవెన్యూ డివిజనల్ అధికారి సాయి మాట్లాడుతూ బొబ్బిలి డివిజన్ పరిధిలో కోడి పందాలు, గొర్రె పందాలు జరగకుండా చూడాలని, దేవాలయాలుకు 300 మీటర్లు వరకు జంతు బలులు జరగకుండా చూడాలని, వీధికుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయాలని, అన్నీ పాఠశాలల్లో కైండ్నెస్ క్లబ్స్ ఏర్పాటు చెయ్యాలని పిల్లల్లో జంతువులు పట్ల జాలి, దయ, ప్రేమ కలిగించడానికి అవగాహన సదస్సులు ఏర్పాటు చెయ్యాలని జీవో.23ప్రకారం పెదమానాపురం సంతలో పశువుల అక్రమ రవాణా అరికట్టడానికి వెంటనే పోలీసు పిర్యాదు చేయాలని దత్తిరాజేరు పంచాయతీ విస్తరణ అధికారి వాణిశ్రీ ని ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ గో సంరక్షణ సమైక్య రాష్ట్ర అధ్యక్షులుజీవబందు లోగిశ రామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలోనే అతి పెద్దదైనా పెదమానాపురం పశువులు సంతకు ఎటువంటి లైసెన్స్ లేకపోయినా అక్రమంగా పశువులు రవాణా జరుగుతుందని దీనిని అరికట్టడానికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కోరారు. బొబ్బిలి డివిజన్ పరిధిలో అన్నీ మండలాల్లో జంతు సంక్షేమ కమిటీలు ఏర్పాటుకు ఆదేశాలు జారీ చెయ్యాలన్నారు. అక్రమ రవాణాలో పట్టుకున్న పశువులను సంరక్షిరించుటకు ప్రతి మండలాల్లో ఒక గోశాలకు స్థలం మంజూరు చేయాలని కోరారు. అనంతరం గో సంరక్షణ సమైక్య రూపొందించిన

గోమాత చిత్ర పటంతో కూడిన క్యాలెండర్ లను ఆర్డీవో కుమారి ఎ. సాయిశ్రీ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ గో సంరక్షణ సమైక్య రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కేవీఆర్ సత్యనారాయణ, జిల్లా మహిళా అధ్యక్షురాలు చోళ్ళ రాజకుమారి, కార్యదర్శి నీలాపు దేవి, సోము వెంకట లక్ష్మి, బొబ్బిలి పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నీలయ్య,ఉప విద్యాశాఖ అధికారి కె. మోహన్ రావు, తహసీల్దార్ వి. త్రినాథ్ రావు, బొబ్బిలి సబ్ ఇన్స్పెక్టర్ జి. లోవరాజు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ కె. కళ్యాణ్ చక్రవర్తి, దత్తి రాజేరు పంచాయతీ విస్తరణ అధికారి ఆర్. వాణిశ్రీ తదితరులు పాల్గొన్నారు.

నీట్ పరీక్ష రద్దు చేయాలని తలపెట్టిన బంద్ సంపూర్ణం

విశాలాంధ్ర-బొబ్బిలి: నీట్ 2024 ని రద్దు చేయాలని కోరుతూ అఖిల భారత విద్యార్థి సమైక్య, ఎస్ఎఫ్ఐ సంఘాలు తలపెట్టిన బంద్ విజయ వంతం చేశారు. నీట్ పరీక్ష రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అంబేద్కర్ బొమ్మ వద్ద నిరసన తెలియజేశారు.ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో గురువారం పిలుపునిచ్చిన భారత్ బంద్ లో బాగంగా నియోజకవర్గం లో సంపూర్ణంగా జరిగింది. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడారు. నీట్ స్కాంపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ని రద్దు చేయాలని కోరుతూ స్టేట్ బ్యాంక్ దగ్గరలో ఉన్న అంబేద్కర్ బొమ్మ జంక్షన్ వద్ద ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు బి .కిరణ్, కె .మణి కుమార్, ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు శ్రావణ్, భరత్‌కుమార్ లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నీట్ కుంభకోణం పై ఐక్య విద్యార్థి సంఘాలుగా పోరాడుతున్నామని దానిలో భాగంగా భారత్ బంద్ విజయనగరం జిల్లాలో సంపూర్ణంగా జరిగిందని తెలిపారు. దేశంలో ఇంత పెద్ద ఎత్తున వ్యతిరేకత వ్యక్తం అవుతున్న కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ఇప్పటివరకు ఈ విషయంపై సరైన స్పందన చూపించకపోవడం సిగ్గుచేయడానికి విమర్శించారు. విద్యాశాఖ మంత్రి విద్యను పట్టించుకోకపోతే ఇంకా ఏ శాఖ మంత్రి చూస్తారని విమర్శించారు. ఇటువంటి ఎన్నో లీకులకు కారణమవుతున్న నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ని తక్షణమే రద్దు చేయాలని వాటి స్థానంలో గతంలో రాష్ట్ర ప్రభుత్వాలు సీట్లు కేటాయించే హక్కును కలిగి ఉండేవో ఆ హక్కును తిరిగి ఇవ్వాలని డిమాండ్ చేశారు. మేధావులు తయారుచేసే సెంట్రల్ యూని వర్సిటీలో విద్యార్థి నాయకులపై దాడులు ఆపాలని కోరారు. అదేవిధంగా నూతన జాతీయ విద్యా విధానం పేరుతో దేశవ్యాప్తంగా మూతివేసిన పాఠశాల తిరిగి తెరిపించాలని డిమాండ్ చేశారు. ఈ అన్ని డిమాండ్లకై జరుగుతున్న భారత్ బంద్ ను జయప్రదం చేసిన విద్యార్థులకు, కళాశాల, పాఠశాల యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్లు తెరిచి ఈ డిమాండ్ల సాకారానికి కృషి చేయాలని లేకపోతే దీనిపై ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో దేశంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతా మని దీనికి కేంద్ర ప్రభుత్వం వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నేడే మండల సర్వసభ్య సమావేశం. ఎంపీడీవో పావని

విశాలాంధ్ర-మెరకముడిదాం : స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు మండల సర్వసభ్య సమావేశం చీపురుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే అయిన కిమిడి కళా వెంకట్రావు ఆదేశాల మేరకు ఈ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని మండల అభివృద్ధి అధికారిని పావని అధికారులకు తెలియపరచడం జరిగింది.

అలమండ పిహెచ్‌సిని రాష్ట్ర నోడల్ అధికారి తనిఖీ

విశాలాంధ్ర-జామి : మండలంలోని అలమండ ప్రాధమిక ఆరోగ్య కేంద్రాన్ని అడల్ట్ బిసిజి వాక్సినేషన్ రాష్ట్ర నోడల్ అధికారి డా.బి.అరుణకుమారి గురువారం అకస్మికంగా తనిఖీ చేసారు. ముందుగా ఆసుపత్రికి సంభందించి అమలు చేస్తున్న బిసిజి వాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. లక్ష్యం మేరకు చేస్తున్న సిబ్బంది కృషిని ఆమె అభినందించారు. శతశాతం లక్ష్యంను సాదించాలని వారికి తగిన సూచనలు ఇచ్చారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హులైన వారికి బిసిజి వాక్సినేషన్ వేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆమెతోపాటు వైద్యాధికారిణి డా. డి. శ్రావ్య, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

కౌలు రైతుల ఎంపిక కోసం అప్లికేషన్ లు పంపిణీ చేసిన జడ్పీటీసీ వలిరెడ్డి శిరీష

విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి పట్టణం లో ఉన్న రైతు సేవా కేంద్రంలో పంట సాగు హక్కు పత్రం (సి. సి. ఆర్. సి.) అవగాహన నిమిత్తంమండల వ్యవసాయ అధికారి రఘునాథ్ అధ్యక్షతన సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా చీపురుపల్లి జడ్పిటిసి సభ్యులు వలిరెడ్డి శిరీష శ్రీనివాసనాయుడు , గ్రామ సర్పంచ్ మంగళగిరి సుధారాణి శ్రీనివాస్, ఎంపీపీ ప్రతినిధి ఇప్పిలి అనంతం పాల్గొన్నారు. ఎవరైతే భూమిని ఈ సంవత్సరం కౌలుకు చేస్తారో వారు గ్రామ రెవెన్యూ అధికారి దగ్గరికి వెళ్లి సాగు హక్కు పత్రం (సి. సి. ఆర్. సి.) పొందవలెను. ఈ పత్రం పొందిన ఎడల వారికి రాయితీపై ఎరువులు, విత్తనాలు, ఇన్పుట్ సబ్సిడీ, క్రాప్ బుకింగ్ చేసుకొని వారు పండించిన పంటను వారే అమ్ముకోవచ్చును. మరియు బ్యాంకుల్లో అప్పు పొందవచ్చును ఈ సాగు హక్కు పత్రం (సి. సి. ఆర్. సి.) కాలపరిమితి 11 నెలలు ఉంటుంది కావున ఈ హక్కు పత్రాలను రైతులు వినియోగించుకోవాలని కోరడమైంది. కార్యక్రమం లో ఎంపీటీసీ గెరిడి రామదాసు, మాజీ ఎంపీపీ రౌతు కామునాయుడు, తహసీల్దార్ నందిగాం ప్రసాద్, ఆర్.యన్.కే. ఇంచార్జ్ లావణ్య, వి. ఆర్.ఓ.లు నలీమ్, ఉషా, వి.ఏ.ఏ.లు, రెడ్డి నీలకంఠం, మీసాల సీతారాం, ప్రభాత్ కుమార్, నాగచైతన్య, వెంకట్, వినోద్, సచివాలయం 3 సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

గజపతినగరం మార్కెట్ ఆశీలు పాట ఖరారు



విశాలాంధ్ర-గజపతినగరం : గజపతినగరం మేజర్ పంచాయతీ రోజువారి మార్కెట్ ఆసీలు పాట మూడవసారి గజపతినగరం సచివాలయం ఆవరణలో గురువారం సర్పంచ్ నరవ కొండమ్మ ఇన్చార్జ్ ఈవో పిఆర్డి పప్పు సుదర్శనం ఆధ్వర్యంలో జరిగింది ఈ వేలంపాటలో ఐదుగురు ఆటదారులు హాజరు కాగా అందులో గజపతి నగరానికి చెందిన సంచాన పైడ్రాజు ఒకటి ఎనభై ఒక లక్ష రూపాయలకు వేలంపాట పాడి దక్కించుకున్నారు ఈ వేలంపాటలో గ్రామ కార్యదర్శి మంత్రి రమణ పలువురు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రైతు సేవా కేంద్రాలలో కౌలు రైతుల గుర్తింపు సభలు

విశాలాంధ్ర-బాడంగి: పంట సాగు దారుల సాగు హక్కు పత్రం (సిసిఆర్ సి)కౌలు రైతులు గుర్తింపు సభలు గొల్లాది, గజరాయని వలస రైతు సేవా కేంద్రాలలో మండల తహసీల్దార్ రాజారావు, వ్యవసాయాధికారి కే.శిరీష ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. దీనిలో భాగంగా కౌలు రైతులకి, భూ యజమానులుకి అవగాహన కల్పించారు... 11నెలలు కాలానికి కేవలం పంట హక్కు కలిగి ఉండేలా భూ హక్కు లేకుండా ఉంటుంది కావున భూ యాజమానులు భయపడాల్సిన పని ఉండదని సూచించారు. ఈ సిసిఆర్ సి కౌలు రైతుకి పంట అమ్మకానికి, పంట నష్ట భీమా పొందటానికి, విత్తనాలు ఎరువులు పొందటానికి, ప్రభుత్వ పథకాలు పొందటానికి ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.కవులు చేసే రైతులు అందరు తప్పనిసరిగా సీసీఆర్‌సీ కార్డు రెవెన్యూ అధికారి నుండి పొందాలని కోరారు. ఈ సి సి ఆర్ సి కార్డు ఆధారంగా నే వ్యవసాయ శాఖ పథకాలు, రాయితీ లు భూ యాజమానులు తో పాటు కవులు రైతు కి వర్తిస్తాయి అని సూచించారు. కార్యక్రమంలో కోడూరు సర్పంచ్ గౌరి , గొల్లాది సర్పంచ్ మరియు ప్రతినిధులు గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

వంగవీటి జయంతి సందర్భంగా జనసైనికుల నివాళులు

విశాలాంధ్ర-రాజాం: అణగారిన వర్గాల కోసం అనునిత్యం పోరాటం చేసిన బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి వంగవీటి మోహన రంగా 77వ జయంతి సందర్భంగా పట్టణ నాయకులు కె.వి ప్రవీణ్ ఆధ్వర్యంలో వంగవీటి రంగా చిత్రపటానికి పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించారు. మొక్కవోని ధీరుడు,కష్టం అంటే నేను ఉన్నా అంటూ లక్షలమందికి అండగా నిలబడిన వ్యక్తి వంగవీటి రంగా అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి జగదీష్, అన్నంనాయుడు, సునీల్, సత్యనారాయణ,ఎర్రన్నాయుడు, గోవింద్ సత్తిరాజు,తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

గుణుపూర్ పేటలో కౌలు రైతుల గుర్తింపు గ్రామసభ: వ్యవసాయ అధికారి నిర్మల

విశాలాంధ్ర-డెంకాడ: మండలంలోని కౌలు రైతుల గ్రామసభలలో భాగంగా 04-07-24 నుండి 10-07-24 వరకు మండలంలోని గ్రామ సచివాలయ పరిధిలో కౌలు రైతుల గుర్తింపు గ్రామ సభలలో నిర్వహిస్తామని దానిలో భాగంగా మొదటి రోజు గురువారం గుణుపూర్ పేట గ్రామంలో వ్యవసాయాధికారి పి నిర్మల ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామములోని కౌలు రైతులందరికీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.

జెడ్పిహెచ్ స్కూల్ ను ఎమ్ఈఓ జే. త్రినాధరావు తనిఖీ

విశాలాంధ్ర-తెర్లాం: మండలం లో గురువారం పెరుమాలి జెడ్పిహెచ్ స్కూల్ ను ఎమ్ఈఓ జే. త్రినాధరావు సందర్శించడం జరిగింది. స్కూల్ లో చదువుచున్న 3,4,5 తరగతుల విద్యార్థుల వర్క్ బుక్స్ కరెక్షన్ పరిశీలించి తగు సూచనలు చేయడం జరిగింది. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు అభివృద్ధి చేయాలని సూచించడమైందీ. 10.వ.తరగతి చదువుతున్న విద్యార్థులు అందరూ ఉత్తీర్ణులు అయ్యేందుకు తగు కార్యాచరణ ప్రణాళికతయారు చేసి అమలు చేయాలని సూచించాడమైంది. అటల్ టిన్కరింగ్ ల్యాబ్ సమర్ధవంతంగా నిర్వహించి విద్యార్థులలో శాస్త్ర విజ్ఞానం పెంపొందేలా చూడాలని కోరడమైంది. పి ఎమ్ పోషణ ఎమ్ డి ఎమ్ పరిశీలించడమైనది.గురువారం మెనూ అయిన పులిహోర, టమోటా చెట్నీ పరిశీలించడం జరిగింది.పులిహోర తయారీలో సెనగ పప్పు, వేరుశెనగ పలుకులు తగినంతగా వినియోగించాలని ,రుచిగా తయారీ చేయాలని సుచించడమైనది అని ఎమ్ ఈ ఓ విలేకర్ ల తో తెలిపారు.

భారత స్వాతంత్ర్య యోధుడు అల్లూరి : ఎంపిడిఓ

విశాలాంధ్ర-వంగర : భారత స్వాతంత్ర్యయం కోసం పోరాడిన వ్యక్తి అల్లూరి సీతారామరాజని ఎంపిడిఓ సాల్మన్ రాజు వర్ణించారు.గురువారం నాడు మండల పరిషత్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాలవేసిఅల్లూరి సీతారామ రాజు 127 వ వర్ధంతి నిఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ అల్లూరి సీతారామ రాజు భారత స్వాతంత్ర్యయం కోసం పోరాడినయోధుడు,మన్యం వీరుడు,అగ్గిపిడుగు అల్లూరిగా ఆయన వర్ణించారు.మన్యం ప్రజల హక్కుల కోసం అతిచిన్నవయస్సులో పోరాడిన 27 ఏళ్లకే ప్రాణ త్యాగం చేసిన విప్లవజ్యోతి అల్లూరిగా పేర్కొన్నారు. 1897 జూలై 4 న విశాఖ జిల్లా పాండ్రంగిలో వెంకటరామరాజు,సూర్యనారాయణ మ్మ కు జన్మించారు.రామ రాజు 9వతరగతి వరకూ చదివిన అల్లూరిసంస్కృతం, జ్యోతిశ్శాస్త్రం, గుర్రపు స్వారీ పలువిలువిద్యలో ప్రావీణ్యం పొందారు.1917లో విశాఖ జిల్లా కృష్ణ దేవి పట్నం ద్వారా మన్యం ద్వారా అడుగుపెట్టిన అల్లూరి,మన్యంప్రజల దీనస్థితి గతులను పరిశీలించి,బ్రిటిష్ అధికారుల నిరంకుశ చర్యలకు వ్యతిరేకంగా విప్లవానికి సిద్ధంకావాలని ప్రజలకుపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ,ఎంజీఎన్ఆర్ ఈజీ యస్ సిబ్బంది పాల్గొన్నారు.

కౌలురైతు కార్డుదారులకు ప్రభుత్వ రాయితీలు వర్తింపు

- మండల వ్యవసాయాధికారి రవీంద్ర



విశాలాంధ్ర-శృంగవరపుకోట : కౌలురైతు కార్డుదారులకు రాయితీపై విత్తనాల సరఫరా నుంచి పంట కొనుగోలు, భీమా సదుపాయం వంటి సౌకర్యాలు ఉన్నాయని మండల వ్యవసాయాధికారి కె.రవీంద్ర అన్నారు. గురువారం మండలంలోని వినాయకపల్లి, గోపాలపల్లి, ఎస్.కోట తలారి, ధర్మవరం, వెంకటరమణపేట గ్రామాల్లో కౌలు రైతుకార్డు సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుత కౌలురైతు కార్డుల వల్ల రైతుకు నేరుగా విత్తనాలు, ఎరువులు, రాయితీపై ఇవ్వడం జరిగుతుందన్నారు. అలాగే పంట నష్ట పరిహారం, పంట ఇన్సూరెన్స్, పంట కొనుగోలు చేయుట, పంటరుణాలు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. కౌలు రైతు కార్డులను పొందుటకు గాను స్వంత భూమిగల రైతు ఆధార్ కార్డు, వన్ బి పాస్ బుక్, కౌలు రైతు ఆధార్ కార్డు, కౌలురైతు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు వంటివి కౌలు రైతు కార్డు దరఖాస్తుకు పైవన్నీ జత చేయాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో వినాయకపల్లి సర్పంచ్ గనివాడ తులసి, వీఆర్వో చంద్రరావు, వీఏఏ రవి, రైతులు పాల్గొన్నారు.